481) శంకరాభరణం

ప॥ పట్టలేనిభ్రమ గాక।నెట్టన దా గరుణించనివాడా॥

చ॥ హితప్రవర్తకు డీశ్వరుడు ।తతి నంతరాత్మ తాగాన।
రతి నాతని దూరగనేలా।గతియని తలచిన కావనివాడా॥

చ॥ తెగనిబంధువుడు దేవుడు।బగివాయ డిహము బరమునను।
అగపడి సందేహములేలా।తగ నమ్మిన దయదలచనివాడా॥

చ॥ హృదయము శ్రీవేంకటేశ్వరుడు।మొదలనే ఆనందమూర్తిగన।
కదిసి వెలిని వెదకగనేలా।యెదుర గనిన వరమియ్యనివాడా॥